18 సూర్య వ వసంతంలోకి ...
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 | పేజీలు : 11

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి : సబితాఇంద్రారెడ్డి



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 19): ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి ఎంతో ఉపయో గప డుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మీర్ పేట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో తుక్కుగూడ మున్సి పాలిటీకి చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు జెల్లల లక్ష్మయ్య యాదవ్, కౌన్సిలర్ రెడ్డిగళ్ల సుమన్ ,నాయకులు బుచ్చిరెడ్డి,వెంకట్‌రాజీరెడ్డి, రమేష్, శ్రీలత యాదవ్ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో మిలాదున్ నబి వేడుకలు



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లీం, మైనార్టీ నాయకులు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19): మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం ఆమనగల్ పట్టణంలో ముస్లిం మైనార్టీలు భారీ ర్యాలీ నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినంను పురస్కరించుకుని నిర్వహించిన మిలాద్-ఉన్-నబి వేడుకల్లో భాగంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ముస్లిం, మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సి.ఐ ప్రమోద్ కుమార్, ఎస్.ఐ వెంకటేష్‌లు హాజరై జామియా మజీద్ కమిటీ అధ్యక్షులు మాసూమ్‌తో కలిసి జండా ఊపి లాంఛనంగా ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గౌస్ మొయినోద్దీన్, ముస్లీం, మైనార్టీ నాయకులు సయ్యద్ ఖలీల్, ఖాదర్ ఖాద్రి, జబ్బార్, అఫ్జల్, నయనీ ,అక్రమ్, బాబా ,అమీర్ పాషా, రావూఫ్, అహ్మద్, మూస, ఇస్మాయిల్, అసద్, ఫిరోజ్, అక్బర్ ,ఇమ్రాన్ ,సోహెబ్, సమీర్ జునేత్, ఫైసల్, అర్ఫాత్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా...

- ప్రజాపాలన మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ
- అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





యాలాల్ ,మేజర్ న్యూస్(సెప్టెంబర్19)ః మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500/- లకే సబ్సిడీ ద్వారా గ్యాస్ సిలిండర్లు పొందుతున్న లబ్దిదారులకు గుర్తింపు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు గుర్తింపు పత్రాలు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... కల్యాణలక్ష్మి పథకం పేదింటి అమ్మాయిలకు ఆర్థిక భరోసా ఇస్తుందని 51 మంది లబ్ధిదారులకు రూ. 51,05,916/- విలువ గల కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మన ప్రభుత్వం మండలంలోనే కృషి విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు మహిళ సంఘాలకు బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం సోనియమ్మ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి కట్టుబడి ఉన్నారు. మిగతా 2లో

# రోడ్డెక్కిన విద్యార్థులు..!

- బస్సు సౌకర్యాల కోసం మెరుపు ధర్నా - డిపో మేనేజర్‌పై మండిపాటు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : సమయానికి బస్సులు రాక రోజు ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో ఒక్కసారిగా విద్యార్థులు మెరుపు దర్నాకు దిగారు. గురువారం వివిద గ్రామాల నుండి చదువుకోసం షాద్‌నగర్ పట్టణానికి వచ్చే విద్యార్థిని, విద్యార్థులు ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో దర్నాకు దిగారు. డిపోమేనేజర్ తీరు సరిగా లేదని , సమయానికి బస్సులు రాకపోవడంతో తమ చదువుల పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మెరుపు దర్నాకు దిగడంతో పోలీసులు విద్యా ర్థి సంఘాల నాయకులతో పాటు పలువురిని అదుపులోనికి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్బంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్ పథకం ఎఫెక్ట్ పేద విద్యార్థుల చదువుపై పడుతుందన్నారు. షాద్‌నగర్ బస్ డిపో మేనేజరన్‌కు గతంలో పలుమార్లు విద్యార్థి




సంఘాల నేతృత్వంలో వినతి పత్రాలు సమర్పించినా పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. మిగతా 2లో

# కన్నతల్లిని చంపిన కసాయి కొడుకు





మృతి చెందిన వృద్ధురాలు

సంఘటన స్థలాన్ని చేరుకొని విచారిస్తున్న పోలీస్‌లు

పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19)ః రోజూ మద్యం తాగి వస్తున్న కొడుకుని చూసి తాగొద్దని మందలించినందుకు ఆ తల్లిపై ఓ కసాయి కొడుకు కర్కశంగా ప్రవర్తించాడు. ఆవేశంతో కాలితో తన్నగా ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. ఈ దారుణ ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్లో శంకరమ్మ కుటుంబం జీవనం సాగిస్తోంది. కుటుంబాన్ని పోషించాల్సిన ఆమె కొడుకు రోజూ మద్యం తాగి వచ్చేవాడు. దీనిపై ఆమె తరచూ కుమారున్ని మందలించేది. బుధవారం రాత్రి కూడా తాగి వచ్చిన కొడుకును ప్రశ్నించగా మద్యం మత్తులో ఆవేశంతో కసాయి కొడుకు ఆమెను కాలితో తన్నాడు. దీంతో ఆమె రోడ్డుపై కుప్పకూలింది. అయినా కూడా శంకరమ్మపై కర్కశంగా ప్రవర్తించడంతో స్థానికులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో కొడుకు అక్కడి నుంచి పరారయ్యాడు.అనంతరం స్థానికులు శంకరమ్మను తట్టిలేపినా లేవలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పరిగి ఆస్పత్రికి తరలించారు.తమ తమ్ముడు కొట్టడంతోనే తమ తల్లి మృతి చెందినట్లు కుమారుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు పోలీసులు తెలిపారు.

# రోడ్కెక్కిన విద్యార్థులు..!

**మొదటిపేజీ తరువాయి...** గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి చేరుకునేందుకు చాలా వరకు బస్సులు తగ్గించారని, వచ్చే ఒకటి రెండు బస్సులు కూడా వేళకు రాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు, ప్రజలకు సౌకర్యంగా బస్‌లను నడపాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు విజయ్ చారి, ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాద్యక్షులు శివ, విద్యార్థి సంఘాల నాయకులు శివ శంకర్ , దర్మారెడ్డి, అమీర్,సిద్దు శ్రావణి, అఖిల,స్వాతి, మానస, లహరి, సాత్విక, షాలిని తదితరులు పాల్గోన్నారు.

# కల్యాణలక్ష్మి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా...

**మొదటిపేజీ తరువాయి...** జుంటుపల్లి,శివసాగర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం.దౌలాపూర్ గ్రామం దగ్గర ఇంటిగ్రేటెడ్ స్కూల్ మహిళ సంఘాలకు పావలా వడ్డీ రుణాలు,అమ్మ ఆదర్శ కమిటిలో సభ్యులుగా చేర్చి మహిళలను ఆర్థికంగా బలోపేతానికి కృషి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తంరావు,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ జిల్లా కోఆప్షన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా,బిసి సెల్ అధ్యక్షులు అమృతప్ప, డైరెక్టర్ మొగులప్ప,మాజీ మండల అధ్యక్షులు భీమప్ప స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు,అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా అభ్యంతరాలపై సమావేశం



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ, గ్రామాలకు సంబంధించిన ఓటర్ల జాబితా అభ్యంతరాలపై మండల ఎంపిడిఓ రవిచంద్ర కుమార్ రెడ్డి ,ఎమ్మార్వో ఆజాఅలి, ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ... ఓటర్ జాబితాలోఏవైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి , తాసిల్దార్ ఆజం అలీ, ఎంపీ ఓ కిష్టయ్య , మరియు వివిధ పార్టీల నాయకులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీధర్ రెడ్డి, కేశంపేట్ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, జావిద్, బిజెపి నాయకులు రఘురాములు గౌడ్, లే మామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ , ఎన్. గోపాల్, యుగంధర్ ,శ్రీకాంత్, తుమ్మల గోపాల్, నాయకులు పాల్గొన్నారు.

## తడి చెత్త పొడి చెత్త అవగాహన కార్యాక్రమం



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 19 ) స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా షాబాద్ మండలంలోని జై భీమ్ కాలనీ లో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ గ్రామపంచాయతీ కార్యదర్శి అనిత మాట్లాడుతూ%ౌ%తడి చెత్తను పొడి చెత్తను వేరు చేయాలని రెండు కలిపి ఉంచకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జై భీమ్ కాలనీలో శ్రమదానం చేశారు. ప్లాస్టిక్ వాడొద్దని తెలిపారు. ప్లాస్టిక్ వాడొద్దని కాలనీలో ఉన్న షాప్స్ వారందరితో మాట్లాడి షాప్స్ వారికి ప్లాస్టిక్ వాడోద్దని చెప్పారు.



# ఓటర్ జాబితాపై అఖిలపక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

**- ఇల్లు తిరిగి ఓటర్ జాబితా సవరించాలని ఆదేశాలు ఉన్నా పట్టించుకోని గ్రామ కార్యదర్శులు - తప్పుల తడకగానే ఓటర్ జాబితా**

**- ఉన్నతాధికారులు సమయం ఇచ్చిన సవరించని గ్రామ కార్యదర్శి - గ్రామ కార్యదర్శుల తీరుపై సమావేశంలో మండిపడ్డ అఖిలపక్ష నాయకులు**



మొయినాబాద్ మేజర్ న్యూస్... గ్రామ కార్యదర్శులు ఇల్లులు తిరిగి ఓటరు సవరణ జరపాలని ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చినా గ్రామ కార్యదర్శి మాత్రం పట్టించుకోకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలోనే కూర్చొని ఓటర్ సవరణ చేయడంతో ఓటర్ జాబితా ఇంకా తప్పులు తడకగానే ఉందని జాబితా పై అఖిలపక్ష సమావేశంలో జరిగిన కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు గ్రామ కార్యదర్శుల తీరుపై మండిపడ్డారు గురువారం మండల ఎంపీడీవో సంధ్య అధ్యక్షతన నిర్వహించిన ఓటర్ జాబితా సవరణలోని లోపాలపై అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ గత

సార్వత్రిక ఎన్నికలలో ఓటరు జాబితాలో చాలా వరకు తప్పులు ఉన్నాయని ఒక కుటుంబంలో నలుగురు వ్యక్తులు ఉంటే వేరే వేరే వార్డులలో నలుగురివి ఓటర్ లిస్టులో పేర్లు నమోదు కావడం వంటి సమస్యలు ఓటర్ లిస్టులో ఉండడంతో ఓటర్లు అనేక ఇబ్బందులకు గురయ్యారని కొందరు ఏ వార్డులో వారి పేరు ఉందో తెలియక ఓటే వేయలేని పరిస్థితి వచ్చిందన్నారు దాని సవరించేందుకే ఎన్నికల అధికారులు సమయం ఇస్తే ఇల్లు తిరిగి ఓటరు జాబితా సవరించకుండా గ్రామ కార్యదర్శులు కాలయాపన చేసి ఓటరు జాబితాను మళ్ళీ తప్పులు తడకగానే ఉంచడం సరైన పద్ధతి కాదన్నారు గ్రామ కార్యదర్శులకు మరోసారి అధికారులు సమయమిచ్చి ఓటరు జాబితాను సరి చేయాలన్నారు కొన్ని గ్రామాల్లో ఇరుగుపొరుగు రాష్ట్రాల వారి పేర్లు ఓటర్ లిస్టులో ఉన్నాయని వారు ఎవరో ఆ గ్రామంలోని వారికి ఎవరికీ తెలియదని అలాంటి వారి పేర్లు తొలగించాలని అధికారులకు సూచించారు కొన్ని గ్రామాల్లో ఒకే వ్యక్తికి హైదరాబాదులో ఓటర్ లిస్టులో పేరు గ్రామాల్లో ఓటర్ లిస్ట్ లో పేరు రాయించుకొని ఇక్కడ గ్రామ సర్పంచి ఎన్నికల్లోను ఓటు వేస్తున్నారు అక్కడ మున్సిపల్ ఎన్నికల్లోను ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు అలాంటి వ్యక్తుల పేర్లు తొలగించాలని ఒకే చోట ఓటు హక్కును వినియోగించుకునేలా చేయాలని అధికారులకు ఆయా పార్టీల నాయకులు సూచించారు ఓటర్ సవరణకు ఆగస్టు నెలలో సమయం సమయమిచ్చారు ఓటర్ లిస్టులో సవరణ చేయకుండానే గ్రామపంచాయతీ ఆవరణలో ఓటర్ లిస్ట్ లను కొందరు గ్రామ కార్యదర్శులు పెట్టారు వినాయక చవితి సందర్భంగా ఆ ఓటర్ లిస్టును గ్రామంలో గమనించేందుకు కూడా సమయము లేకపోయింది కాబట్టి మరోసారి ఓటర్ జాబితా ను సవరించి జాబితాను గ్రామ కార్యాలయంలో పెట్టాలని అధికారులకు సూచించారు.

# గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**–ఘనంగా నవరాత్రి ఉత్సవాలు - భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి - భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు**

యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో శ్రీ శ్రీ బొగ్గుల గట్టు సీతారామ లింగేశ్వర స్వామి ఆలయంలో గణపతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన ప్రభువుల సహకారంతో ఎమ్మె అయిలయ్య, పాలకూర్ల రామస్వామి, ఉడుతల జంగయ్య, గుణగంటి వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్గనైజర్ ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం అనంతరం ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... గణపతి నవరాత్రి ఉత్సవాల లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని గణపయ్య శోభయాత్ర నిర్వహించారు. భగవంతుడి ప్రజలపై ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని



నిర్వాహకులు కోరుకున్నారు. రాజకీయాల పార్టీలకతీతంగా, యువతి, యువకులు, వివిధ పార్టీల నాయకులు, సుమారు ఇరవై ఏళ్ల నుండి రామాలయంలో గణేష్ ఉత్సవాలను జరుపుకుంటున్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను సిబ్బందిని సన్మానించిన మాజీ మంత్రి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 19): గణనాథుల నిమజ్జనానికి భక్తులకు ఎలాంటి ఆటంకాలు కల్గకుండా చేసిన మున్సిపల్ అధికారులను మాజీ మంత్రి సబితా రెడ్డి సత్కరించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మంత్రాల చెరువులో సిటీ నలుమూలల నుంచి గణేశ నిమజ్జన కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు సిబ్బంది ఎటువంటి అవాంకనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమం పటిష్టమైన ఏర్పాట్లు చేసి శాంతియుతంగా జరగడానికి కష్టపడి పనిచేసిన వారికి మునిసిపల్ కమిషనర్ డి ఈ మేనేజర్ శానిటేషన్ సిబ్బందిని ఘనంగా శాలువలతో సన్మానించి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : మహేశ్వరం సీడీపీవో శాంతి శ్రీ

కందుకూరు, మేజ్‌న్యూస్ ( సెప్టెంబర్ 19): పౌష్టికాహారంతో సంపూర్ణమైన ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ మహేశ్వరం సీడీపీవో శాంతిశ్రీ అన్నారు. గురువారం మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో పోషణ్ అభియాన్-2024 లో భాగంగా విద్యార్థినులకు పోషకాహారం, పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా రాచులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విద్యార్థినులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి శ్రీ మాట్లాడుతూ...పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటామని, జంక్ ఫుడ్స్ తీసుకోవడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆమె వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ...ఆడపిల్లలకు చదువు ప్రాముఖ్యత, బాగా చదివితే అన్నిరంగాలలో విజయావకాశాలు సాధించవచ్చని సూచించారు. ప్రస్తుత కాలంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా,ఆర్‌బీఎస్‌కు డాక్టర్ వాజిదా, సూపర్‌వైజర్లు ఇందిర,సబిత, ప్రొటెక్షన్ ఆఫీసర్ భానుచందర్, ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఘనంగా అన్నోజిగూడ బంజరా యూత్ అసోసియేషన్ వినాయకుని సిల్వర్ జుబ్లీ శోభ యాత్ర

● అత్యధికంగా 2లక్షల 55వేలు పలికిన లడ్డు



లడ్డును కైవసం చేసుకున్న జితేందర్ నాయక్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ బంజరా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక సిల్వర్ జుబ్లీ సందర్భంగా గురువారం గిరిజనుల సాంప్రదాయ నృత్యాలు, బ్యాండ్ వాయిద్యాల మధ్య వైభవంగా వినాయకుని శోభయాత్ర నిర్వహించారు. ఈ మేరకు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, తండా నాయకులు నానావత్ రాంసింగ్ నాయక్, సంతోష్ నాయక్‌ల ఆధ్వర్యంలో వినాయకుని వద్ద 13 రోజుల పాటు నిత్య పూజలు అందుకున్న లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అత్యధికంగా వేలం పాడిన నానావత్ జితేందర్ నాయక్ 2లక్షల 55వేలకు వినాయక లడ్డును కైవసం చేసుకున్నారు. వినాయకుని వద్ద ఉన్న పండ్లు పూలు, శాలువాలను 27వేలకు అతిమల అశోక్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, తండా పెద్దలు మాట్లాడుతూ బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 సంవత్సరాలుగా వినాయకుడిని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందని, సిల్వర్ జుబ్లీ సందర్భంగా వినాయక నిమజ్జనం యాత్రా ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గుగులోత్ గోవింద్ నాయక్, నానావత్ విజయ్ సింగ్ నాయక్, విస్లావత్ రామ నాయక్, అంగోత్ విజయ్ నాయక్, అంగోత్ వినోద్ నాయక్, నానావత్ సురేష్ నాయక్, నానావత్ రాజు నాయక్, నానావత్ దేవిసింగ్ నాయక్, అంగోత్ సంతోష్ నాయక్, విస్లావత్ వినోద్ నాయక్, నానావత్ సురేష్ నాయక్, యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నానావత్ రాకేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి అంగోత్ ఆదిత్య నాయక్, ఉపాధ్యక్షుడు విష్ణు రెడ్డి, డైరెక్టర్లు నానావత్ శేఖర్ నాయక్, కోశాధికారి గుగులోత్ రామ్ నాయక్, కార్యదర్శి విస్లావత్ సాయి నాయక్, సభ్యులు ప్రశాంత్, ఉపేందర్, వేణుగోపాల్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో పెరటి కోళ్ల పంపిణీ



కీసర,మేజర్ న్యూస్ (సెప్టెంబర్,19):పెరటి కోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని ఏపీఎం సంతోష్ పేర్కొన్నారు. గురువారం కీసర మండల స్నేహ సొసైటీ మహిళా సంఘాలకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపిఎం సంతోష్ మాట్లాడుతూ... మండలంలోని యాద్గార్ పల్లి,చీర్యాల,కీసర,బోగారం గ్రామాలలో అందజేయడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా 15 యూనిట్ల గాను 1470 కోడి పిల్లలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఒక్క కోడి పిల్లలకు 110 రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు మంచి వ్యాపార వేత్తలుగా మారే అవకాశం ఉన్నదని అన్నారు. సిసిలు మంజుల, సుదర్శన్ రెడ్డి, దుర్గాదేవి, కవిత, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



యాలాల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ నివాసంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ ఘనంగా సన్మానించిన సిద్రాల కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు, సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మండల అధ్యక్షులు నర్సిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

● మేడ్చల్ జిల్లా సమక్షేమాధికారి కృష్ణారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ, అత్యుత్తమ వయో వృద్ధులు, నిరుపేద సీనియర్ సిటిజన్లకు విశిష్ట సేవలు అందిస్తున్న అర్హులైన సంస్థలకు రాష్ట్ర స్థాయి అవార్డులను అందజేయడం కోసం, అర్హులైన వయో వృద్ధులు, సంస్థల నుంచి వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ సాధికారత సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తోందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు పత్రికలకు ప్రకటన విడుదల చేస్తూ, పూర్తి వివరాలు (అవార్డు కేటగిరీలు, సబ్– కేటగిరీలు, అర్హతలు, దరఖాస్తు విధానం, క్యాలెండర్ ఆఫ్ యాక్టివిటీస్, అప్లికేషన్–ఫారమ్)లు www.wdsc.telangana.gov.in వెబ్సైట్ నుండి పొందవచ్చున్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారమ్ కు అన్ని సంబంధిత ధృవపత్రాలు జతపరచి, ఈ నెల 25 సాయంత్రం 5 గంటల లోపు సంచాలకుల కార్యాలయం (వికలాంగులు, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ హైదరాబాద్ – గ్రౌండ్ ఫ్లోర్, వికలాంగుల సంక్షేమ భవనము, నల్గొండ క్రాస్ రోడ్డు బస్ స్టాప్ ప్రక్కన, మలక్ పేట్, హైదరాబాద్ – 500036 లో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు – 9652394751, 040–24559048లకు సంప్రదించవచ్చున్నారు. నిర్ణీత తేదీలలో ఒరిజినల్ దరఖాస్తు ఫారాలను పైన తెలిపిన కార్యాలయంలో సమర్పించనిచో దరఖాస్తులు తిరస్కరించబడునని కూడా కృష్ణా రెడ్డి వివరించారు.



# 21లోపు ఓటర్ జాబితాలో అభ్యంతరాలు తెలపండి

● డిఎల్ పిఓ శంకర్ నాయక్

దౌల్తాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19):ఓటరు జాబితాలో అభ్యంతరాలు ప్రతి ఒక్కరూ ఈనెల 21 వ తేది వరకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపాలని డిఎల్ పిఓ శంకర్ నాయక్ తెలిపారు. ఈ నెల 13 న మండలం కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ జాబితా ను విడుదల చేయడం జరిగింది అన్నారు.అందులో భాగంగా నే 14తేది నుండి ఈ నెల 21 వరకు ఓటర్ జాబితాలో ఏమైనా తప్పులు ఉంటే మీ గ్రామానికి చెందిన అధికారులకు తెలుపాలన్నారు. ఓటర్ల ముసాయిదా జాబితా తయారీ కై అన్ని రాజకీయ పార్టీలు ప్రజా ప్రతినిధుల సహకారం అందించాలని డిఎల్ పిఓ శంకర్ నాయక్ కోరారు.గురువారం ఎంపిడివో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితాపై అభ్యంతరాలకై ఈనెల 21 చివరి తేదీ అని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా పై అభ్యంతరాలు అదేవిధంగా ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులను కోరారు. ఈనెల 26న అభ్యంతరాలు సూచనలు పరిగణలోకి తీసుకొని ఈనెల 28న చివరి ఓటర్ జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఓ శంకర్‌నాయక్.

అనంతరం పంచాయతీ కార్యదర్శిలతో సమావేశమయ్యారు. ఈనెల 21 వరకు ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే తొందరగా ప్రజల నుండి దరఖాస్తు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్రావు, మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి ,జంగం వీరన్న, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, మాజి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీములు రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహరాజ్ యువసేన గణపతి ఊరేగింపు

● 60వేలకు లడ్డును దక్కించుకున్న మొరుగు నవీన్



కీసర,మేజర్ న్యూస్(సెప్టెంబర్,19):కీసర ఎస్సి కాలనీ మహరాజ్ యువసేన ఘననాథుడి నిమర్జన శోభయాత్ర వైభవంగా జరిగింది. 11రోజుల పాటు పండితుల చేత పూజలందుకున్న గణపతి లడ్డును మహరాజ్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన గణేష్ నవరాత్రుల లడ్డు వేలం పాటలో అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి మొరుగు నవీన్ 69వేలకు దక్కించుకున్నారు. మరో లడ్డు ను కాలనీ వాసి తుడుం భరత్ దక్కించుకున్నారు. ఈ మేరకు వారికి యువసేన సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. కాగా మహరాజ్ యువసేనకు లడ్డును ఎం.డి అన్వర్ ముందుకి వచ్చి లడ్డును డోనేట్ చేయడం విశేషంగా యూత్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం శోభయాత్ర బ్యాండ్ మెల్లాల మధ్య మహిళలు, యువకులు వైభవంగా జరుపుతున్నారు.



# చదువుతోపాటు క్రీడలలో రాణించాలి: మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా

కుల్కచర్ల మేజర్ న్యూస్(సెప్టెంబర్ 19): విద్యార్థినీ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రిన్సిపల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి హెప్సిబా తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలలో మండలపరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలోనిమోడల్ స్కూల్ చెందినబాల బాలికలుఅండర్ 14అండర్17లో ప్రథమద్వితీయ స్థానాలనుసాధిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకొని ఉన్న ఊరుకు కన్నవారికి పేరు తీసుకురావాలని క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో రాణించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి ఉపాధ్యాయ బృందం క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్ పంపిణీ

# పారిశుద్ధ్యనిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలు : ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి

## స్వచ్ఛ గ్రామాలే లక్ష్యమంగా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు





మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 19): పారిశుద్ధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలుగా రూపుదిద్దుకుంటాయన్ని మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి అన్నారు.గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ,తుమ్మలూర్ గ్రామంలో ఎంపీడీవో శైలజారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా 'స్వచ్ఛతా హీ సేవ 2024' కార్యక్రమ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ... ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ ఈ కార్యక్రమాలు జరగనున్నాయని 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. మహాత్ముని జయంతి వేడుకల సందర్భంగా ప్రతి పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్లు పూర్త్యైన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివస్‌ను చేస్తున్నారు. మండలంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయితీల్లో 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు ప్రధాన కూడళ్లు, ప్రజోపయోగ స్థలాలు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల్లో చెత్త, మురుగు తొలగిస్తారు. స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రజల శ్రమదానంతో పారిశుద్ధ్య పనులు చేపట్టలని అధికారులకు జూచించారు.కార్యక్రమంలో కంపోస్ట్ షెడ్లలో తడి, పొడి చెత్తను వేరు చేయాలని, చెత్త నుంచి ప్లాస్టిక్, గాజు, ఇతర వస్తువులు వేరుచేయాలి. మిగిలిన తడిచెత్త వ్యర్థాలను సేంద్రియ ఎరువుగా మార్చాలి.అక్టోబర్ 2న చివరి రోజు గ్రామసభల్లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించేలా ప్రత్యేక తీర్మానాలు చేయాలి. వస్త్ర సంచులు వినియోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతా ప్రాధాన్యంపై విద్యాలయాల్లో క్విజ్ పోటీల నిర్వహణ, విద్యార్థులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, మహాత్మా గాంధీ వారసత్వాన్ని గౌరవించడం, స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవడమే.. ప్రతిజ్ఞ చేయాలనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. దేశ పౌరులను భాగస్వాములుగా చేయడమే కాకుండా.. స్వచ్ఛతా కార్యక్రమాల్లో వారిని చురుగ్గా పాల్గొనే అవకాశం 'స్వచ్ఛభారత్' దివస్ ద్వారా కలుగుతుంది.ఈ కార్యక్రమంలో ఏపిఓ పరిమళ, పంచాయితీ కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలి

★ముసాయిదా ఓటరు జాబితాలో సవరణలు, అభ్యంతరాలకు వివిధ రాజకీయపార్టీల అధ్యక్షులతో సమావేశంలో మండల అధికారులు



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): 2024 గ్రామపంచాయతి సాధారణ ఎన్నికలకు సంబంధించి వెలువరించిన వార్డుల వారీ ముసాయిదా ఓటరు జాబితాలో ఏవేని తప్పులు, సవరణలు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 21లోగా గ్రామపంచాయతిలో గాని మండల పరిషత్ కార్యాలయంలో గాని అందజేసి పకడ్బందీగా ఓటరుజాబితాలను తయారుచేసేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని మండల అధికారులు కోరారు. ముసాయిదా ఓటరు జాబితాలను ఇప్పటికే గ్రామపంచాయతి కార్యాలయాల నోటీసు బోర్డుల్లో ఉంచడం జరిగిందని వారు వివరించారు. నందిగామ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ, తహసీల్దార్‌ల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ రాజకీయపార్టీల అధ్యక్షులతో ఓటరుజాబితా రూపకల్పనపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూముసాయిదా ఓటరు జాబితాల్లో ఏవేని సవరణలు, తప్పులు, అభ్యంతరాలు ఉంటే ఈనెల 21లోగా గ్రామ కార్యదర్శికి గాని మండల పరిషత్ కార్యాలయంలో అందిస్తే వెంటనే సరిచేసేందుకు ఈనెల 26లోగా జిల్లా పంచాయతి అధికారికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాలను పకడ్బందీగా, సమర్ధవంతంగా రూపొందించేందుకు అన్ని రాజకీయపార్టీలు సహకరించాలని అధికారులు కోరారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయపార్టీల అధ్యక్షులు జంగా నర్సింహులు (కాంగ్రెస్), ఎ. అంజనేయులు (బిఆర్ఎస్), టి. నర్సింహులు (టిడిపి), చెన్నయ్య (బిజెపి)కె. నర్సింహ్మా (సిపిఎం), కె. రవి (బిఎస్‌పి) జంగయ్య (సిపిఐ), మండల అధికారులు తహసీల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ, సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన సబితా ఇంద్రారెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీకి సంబంధించి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మాజీమంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గురువారం తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీకి చెందిన పలువురు స్థానిక బిఆర్ఎస్ 19వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ సహకారంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ద్వారా సీఎం సహాయనిధి కింద అర్జీ పెట్టుకోగా, మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందలేని నిరు పేద ప్రజలకు సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెనువెంటనే అందే విధంగా కృషి చేశారని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో సీఎం సహాయనిధి చెక్కులు అందడంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొందన్నారు. సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెనువెంటనే అందే విధంగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఏడవ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**– కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఏడవ డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ నరసారెడ్డి కాలనీ, రాధానగర్ ఫేస్ 2 లో రూ.30 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి పనులను ప్రజల కోసం చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. చేపట్టిన పనులను పర్యవేక్షించడం జరుగుతుందని వివరించారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను అందించాలి

**చేవెళ్ల ఏడీఏ బీజే సురేశ్‌బాబు**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 19) ః రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే అందించాలని చేవెళ్ల ఏడీఏ బీజే సురేశ్‌బాబు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని రైతు వేధికలో గురువారం మండలంలోని ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాల యాజమానులతో మండల ఏవో శంకర్‌లాల్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులకు అందించే విత్తనాలు, ఎరువులను గుర్తింపు పొందిన కంపెనీలవి లైసెన్స్ ఉన్నవే అమ్మాలన్నారు. రైతులు బాగుంటేనే మనమంతా కూడా బాగుంటామని అందుకే రైతులకు అందుబాటులో ఉంటూ సరైన సమయంలో కావాల్సిన ఎరువులను, మందులను, విత్తనాలను అందించేలా చూసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు మందులు అమ్మినట్లు ఫిర్యాదులు అందితే మాత్రం కఠిన చర్యలు ఉంటాయన్నారు. అందుకే ముందుగానే అందరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. దుకాణాల వద్ద ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్ట్రార్లను నమోదు చేసుకోవాలని సమాచారం వ్యవసాయాధికారులకు అందించాలన్నారు. ప్రతి ఎరువుల, విత్తనాల ధరలు దుకాణం ముందు రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయాధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలన్నారు. ఈసందర్భంగా నూతనంగా చేవెళ్ల డివిజన్‌కు వచ్చిన ఏడీఏ సురేశ్‌బాబు, ఏఈవో శంకర్‌లాల్‌లను దుకాణాల యాజమానులు అంతా కలిసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండలంలోని ఫర్టిలైజర్, సీడ్ దుకాణాల యాజమానులు, ఏఈవోలు తదితరులు ఉన్నారు.

# ఓటరు ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలిపాలి

★ మార్పులు చేర్పులకు 21 తేది వరకు అవకాశం

★రాజకీయ పార్టీల సమావేశంలో ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 19): గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఎంపీడీవో సరిత సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకుల సమావేశంలో తాహసీల్దార్ గోపాల్ , ఎంపీవో గీతలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ 2024 గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితా గ్రామపంచాయతీల వారిగా వార్డు విభజన సూచిస్తూ ప్రచురించడం జరిగిందన్నారు. గ్రామాలలో అభ్యంతరాలు ఏవైన ఉన్నయా, మార్పులు జరిగితే, ఓటరు ముసాయిదా జాబితాపై ఈ నెల 21 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. మాజీ ఎంపీపీ అశోక్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎల్లారెడ్డి, డీఎస్పీ రాష్ట్ర నాయకులు అమరేందర్, నాయకులు సంజీవరెడ్డి, శేఖర్ గౌడ్, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు మండల నూతన కార్యవర్గం ఎన్నిక



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): మాడ్గుల మండలం కొల్కులపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు వి. వెంకట్‌రాంరెడ్డి, పిఆర్‌టియు సీనియర్ నాయకులు, కొల్కులపల్లి ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై నూతన కార్యవర్గ ఎన్నికను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల నూతన అధ్యక్షులుగా సుధాకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా అశోక్‌రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా చంద్రశేఖర్, కార్యదర్శిగా శివకుమార్, మహిళా కార్యదర్శిగా శశికళలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ఉపాధ్యాయసంఘం నాయకులు లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డబ్బాలు తొలగింపు

## గ్రామ కంఠంలో అక్రమంగా వెలసిన డబ్బాలకు వారం క్రితం నోటీసులు జారీ



రోడ్డు పక్కన వెలసిన అక్రమ డబ్బాలను తొలగిస్తున్న అధికారులు.

కోట్ పల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19):మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన డబ్బాలతో వాహనదారులకు, ప్రయాణికు లకు ఇబ్బందులు కలగడం తో పాటు వికారాబాద్ నుంచి వచ్చే లోకల్ బస్సు స్టాండ్ లో మలుపుకోసం, ఇతరత్రా ప్రాంతాలకు వెళ్లి ప్రయాణికులకు బస్టాండ్ లో కూర్చునేందుకు ఇబ్బందికరంగా ఉండేలా పక్కన డబ్బాలు పొందడం కారణంగా మండల కేంద్రంలో కొందరు గత కొన్ని రోజుల క్రితం ఎంపీడీవో డానియల్ కు పిర్యాదు చేయగా వారు స్పందించి గత 10 రోజుల క్రితం అక్రమంగా డబ్బాలను ఏర్పాటు చేసిన డబ్బాలవారికి సెప్టెంబర్ 18 వ తేదీ న అక్రమంగా ఉన్నటువంటి డబ్బాలను మీరే స్వతహాగా తొలగించుకోవాలంటూ పంచాయతీ నుండి నోటీసులు జారి చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. 18వ తేదీ స్వతహాగా తీసుకోవాలని అధికారులు సూచించిన 19వ తేదీ వరకు డబ్బాలు తొలగించని



డబ్బాలను తొలగించిన తర్వాత.

కారణంగా 19వ తేదీ గురువారం దారులు సీఐ భీమ్ కుమార్, కోటపల్లి ఎస్సై స్రవంతి, సిబ్బంది సమక్షంలో మధ్య రెండు జేసీబీలు, రెండు ట్రాక్టర్లను పంచాయతీ అధికారులు హైడ్రా 2.0 తరహాలో కోటపల్లి బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న 7 డబ్బాలతో పాటు అంబేద్కర్ పక్కనే ఉన్న ఓ దుకాణం పక్కన రేకుల షెడ్డును తొలగించారు.

# ఓటర్ల ముసాయిదాకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

- జిల్లా సహాయ ఎన్నికల అధికారి,ఎంపీడీవో నర్సిములు




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సహాయ ఎన్నికల అధికారి,ఎంపీడీవో నర్సిములు

ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19):ఓటర్ల ముసాయిదాకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని జిల్లా సహాయ ఎన్నికల అధికారి,ఎంపీడీవో నర్సిములు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల వివిధ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల ముసాయిదాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరిం చాలని ఆయన అన్నారు. గ్రామాలలోని ఓటర్లను వారి కుటుంబ సభ్యులు ఒక వార్డులో కాకుండా వివిధ వార్డుల్లో ఉండడంతో ఆ కుటుంబ సభ్యులను పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో ఉండి వారి పేర్లను ఒక వద్దకు చేర్చినట్లు ఆయన తెలిపారు. ఆ చేర్చిన ఓటర్ లిస్టు ముసాయిదాను గ్రామపంచాయతీల వద్ద ఉంచామని గ్రామంలో ఎవరికైనా అభ్యంతరం ఉంటే పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలన్నారు. సవరించేందుకు మూడు రోజుల వ్యవధి ఉందన్నారు. ఈనెల 21 లోపు తమ అభ్యంతరాలను తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ సాజిదా బేగం, ఎంపీ ఓ షఫీ ఉల్లాఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, సూపర్డెంట్ సుశీల్ కుమార్ షిండే,వివిధ పార్టీల నాయకులు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



# ఘనంగా అన్నోజిగూడ సూర్య యూత్ వినాయక నిమజ్జనం

- 2లక్షల 10 వేలకు లడ్డును దక్కించుకున్న యంజాల భాస్కర్ గౌడ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సూర్య యూత్ ఘననాథుడి నిమజ్జన శోభయాత్ర వైభవంగా జరిగింది. 13 రోజుల పాటు పండితుల చేత పూజలందుకున్న గణపతి లడ్డు వేలం పాట గురువారం నిర్వహించారు. ఈ వేలం పాటలో అదే గ్రామానికి చెందిన యంజాల భాస్కర్ గౌడ్ 2లక్షల 10వేల రూపాయాలకు అత్యధికంగా వేలం పాడి లడ్డును దక్కించుకున్నారు. పూలు, పండ్లను వేలం పాటలో వేముల శశిగౌడ్ చేజిక్కించుకున్నారు. ఈ మేరకు యూత్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజేశారు. అనంతరం రంగు రంగు విద్యుత్ దీపాల మధ్య, బ్యాండ్ మెల్లాలతో యువతి యువకుల సాంస్కృతిక కార్యక్రమాలతో వినాయకుని శోభయత్రా రంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, పసులాది కుమార్, అల్వాల సంతోష్ గౌడ్, పాపులూరి లోకేష్ రెడ్డి, కిరణ్, లఖాన్, బద్రీ, ఎండి ఖాన్, మహేష్, యంజాల శివ శ్రీకాంత్ గౌడ్, వినోద్, ప్రదీప్, బావని శంకర్, ప్రసాద్, మణి, కిషోర్, పవన్, అంజి, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 19):
గ్రామీణ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపోందించేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల నేతలతో ముసాయిదా ఓటరు జాబితాపై సమీక్ష నిర్వహించారు.

ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే పరిశీలించి తెలియజేయాలని కోరారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధం చేసి పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించడం జరిగిందన్నారు. నూతన ఓటరు నమోదుకు ఈ నెల 21లోపు దరఖాస్తులను అందించాలని తెలిపారు. 28న తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సమాశంలో ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.



రాజకీయ నేతలతో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఉషశ్రీ

# విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి

## వికారాబాద్ డిఇఓ రేణుకాదేవి.



విద్యారుతలతో ముచ్చటిస్తున్న డిఇఓ,

మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్19)ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు ఆంగ్లపైపట్టు సాధించాలనీ,వికారాబాద్ డిఇఓ రేణుకాదేవి పేర్కొన్నారు.మర్పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠవాల,ప్రాథమికొన్నత పాఠవాలలో విద్యార్తులతో ముచ్చటించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఒకరిపై ఒకరుకలసి మెలసి ఉండేలా చూడాలనీససంబందాల వలన ప్రేమ వత్సాల్యంతో పాటు విద్యార్తులు సమనవయంతో మెగి విద్యలో రానిస్తారనీ ఆమే సూచించారు.ప్రాథమిక పాఠవాల విద్యార్థులకు ఆంగ్లం లో రాయడం చదవడం వచ్చేలా చూడాలనీ ఆమేసూచించారు.ఉపాద్యాలు విద్యార్థుల పట్ల ప్రేమగా మెలిగి ఆంగ్లము,మ్యాథ్సలలో రానించేలా చూడాలనీ సూచించారు.విద్యార్థేలు బౌతికంగా ఏ పాఠవాలలో ఉంటారో అదే పాఠవాలలో ఆన్‌లైన్‌లో ఉండేలాచూడా లనీ ఆయా పాఠవాలల ప్రధానోపాద్యాలకు సూచించారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్సీ మహబూబ్‌అలీసిఆర్‌పి యాదగిరితదితరులు పాల్గోన్నారు.



ఉపాద్యాయులకు సూచిస్తున్న డిఇఓ

# గ్యాస్ సబ్సిడి గుర్తింపు కార్డులు పంపిణీ



ఉడిమేశ్వరంలో లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడి గుర్తింపు కార్డులు పంపిణీ

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 19): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు గురువారం గ్యాస్ సబ్సిడి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అన్నీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా గ్యాస్ సబ్సిడి పొందిన లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, లక్ష్మప్ప, మహేందర్, వడ్ల బ్రహ్మం, గ్రామస్థులు అంజిలమ్మ, అనసూయ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలందించిన వయో వృద్ధులకు అక్టోబర్ మొదటి తేదీన పురస్కారాలు

- జిల్లా సంక్షేమ శాఖాధికారిణి కృష్ణవేణి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : వికారాబాద్ జిల్లాలోని విశిష్ట సేవలందిస్తున్న వయోవృద్ధులు, సంస్థలకు అక్టోబర్ ఒకటో తేదీన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలను అందజేస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖాధికారిణి కృష్ణవేణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 25వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు హైదరాబాద్ మలక్ పేట్ లోని నల్గొండ క్రాస్ రోడ్ బస్ స్టాప్ పక్కనున్న దివ్యాంగుల సంక్షేమ భవనంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అప్లికేషన్ ఫారం, పురస్కారాల కేటగిరీల కొరకు, అర్హత ఇతర వివరముల కోసం డిపార్ట్మెంట్ వెబ్ సైట్ లో చూడాలని ఆమె తెలిపారు.

## వచ్చే నెలలో రేషన్ కార్డులు ఇస్తాం : కేఎల్ఆర్

★బ్రోకర్లను నమ్మొద్దు – పారదర్శకంగా కార్డులు జారీ

★కేబినెట్ సబ్ కమిటీ విధివిధానాలు త్వరలో వెల్లడి

★అర్హులైన 15 లక్షల మందికి కొత్త ఆహార భద్రత కార్డులు



మహేశ్వరం,మేజర్న్యూస్(సెప్టెంబకు19): తెలంగాణ ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి చెప్పారు. గురువారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఆహార భద్రత కార్డుల జారీపై విధివిధానాలు ప్రభుత్వానికి అందించగానే వచ్చే అక్టోబర్ నెలలోనే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఆన్ లైన్, అఫ్ లైన్ దరఖాస్తులు మా తుక్కుగూడ కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంచుతామని కేఎల్ఆర్ తెలిపారు. దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల కొత్త కార్డులు మంజూరు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తుందన్నారు. రేషన్ సరుకులపై ఎంత భారమైనా... పేదోడికి అండగా ఉండేందుకు ప్రజాపాలన కొనసాగుతోందన్నారు కిచ్చెన్నగారు. లబ్ధిదారులు బ్రోకర్లకు డబ్బులు ఇచ్చి మోస పోవద్దన్నారు లక్ష్మారెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులైన పేదలందరికీ కార్డులు జారీ చేస్తుందని కేఎల్ఆర్ తెలిపారు.

## ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబానికి టిడిఏ రూ.51వేల ఆర్థిక సహాయం



నందిగామ, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19): నందిగామ మండలం అంతరెడ్డిగూడ గ్రామానికి చెందిన ల్యాబ్ టెక్నిషియన్ అంజనేయులు గుండెపోటుతో గత పదిరోజుల క్రిందట అకాల మృతికి గురయ్యాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న షాద్నగర్ టిడిఏ అసోసియేషన్ నాయకులు ఎల్.టి కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సమకూర్చిన 51వేల రూపాయలను గురువారం అంతిరెడ్డిగూడకు చేరుకొని మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నిషియన్ ఆంజనేయులు కుటుంబానికి టిడిఏ అండగా వుంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వద్ల అరవింద్, సభ్యులు జిల్లెల నవీన్రెడ్డి, పి.శ్రీకాంత్, గడ్డల రమేశ్, ప్రసాద్, రాజేష్, వెంకటేష్, మధు, సురేష్, పురుషోత్తం,విశ్వకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను సబితా రెడ్డి అందజేత



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 19): జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల ను స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెలగూడలో ఉన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితులైన ఏడుగురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. 9వ డివిజన్ ఇన్చార్జి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రామిడి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి పొందిన వారిలో మొదటి సౌమ్య 25,000, అమరమ్మ 51,000 మెగవత్ జగ్గారం 39,000 రొక్కం వెంకటరెడ్డి 30,000 మాధగాని జంగమ్మ 20,500 సందీప్ 19,000 కిలారి సావిత్రి 36,000 అందజేయడం జరిగిందని అన్నారు. బిఎంసి బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మాట్లాడుతూ...మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆశీస్సులతో ఒకేరోజు ఏడు చెక్కులు అందించడం పట్ల రామిరెడ్డి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాభవన్ ముట్టడి నేపథ్యంలో.. బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



మాడ్గుల, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకిచ్చిన రైతు రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు నిర్వహించతలపెట్టిన ప్రజాభవన్ ముట్టడి నేపథ్యంలో గురువారం మాడ్గుల మండలంలో పలువురు బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చంద్రాయన్పల్లిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు ఏమిరెడ్డి జైపాల్రెడ్డి, జర్పులతాండలో మాజీ ఎంపిపి జర్పుల జైపాల్నాయక్, అవురుపల్లిలో బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గౌని లాలయ్యగౌడ్, సుద్ధపల్లిలో మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్యలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్కు తరలించారు. సాయంత్రం సొంతపూచికత్తుపై తమను పోలీసులు విడుదల చేసినట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి, మాజీ ఎంపిపి జైపాల్నాయక్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మేజర్న్యూస్తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను విస్మరించి ప్రజల పక్షాన నిలిచిన విపక్ష పార్టీలను అణిచివేయజూస్తున్నట్లు ఆరోపించారు. రాబోవు రోజుల్లో ప్రజలే నియంత పాలకులకు గుణపాఠం చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## భవిష్యత్ తరాలకు విజ్ఞాన భాండాగారం గ్రంథాలయాలు

★ సెర్ఫ్ స్వచ్ఛంద సంస్థ ప్రయత్నం అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారం ★ఆకులమైలారంలో సామాజిక గ్రంథాలయం ప్రారంభం



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెబంర్): భవిష్యత్ తరాలకు తరగని విజ్ఞాన భాండాగారం గ్రంథాలయాలు. అమెజాన్ వెబ్ సర్వీసెస్, సెర్ఫ్ సంస్థ సహకారంతో గురువారం కందుకూరు మండలం ఆకులమైలారంలో సామాజిక గ్రంథాలయంను ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ...ఒక దీపం మరో దీపాన్ని వెలిగిస్తుందని, అన్ని దానాలలలో కన్న విద్యాదానం మహా గొప్పదని అన్నారు. అమెజాన్, సెర్ఫ్ సంస్థల సహకారంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ నుండి మొదలుకొని కందుకూరు వరకు ఎన్నో సామాజిక అభివృద్ధి పనులతో పాటు 17 అంగన్వాడి కేంద్రాలు, 9 సామాజిక గ్రంథలయాలు, 14 ఉన్నత పాఠశాలలో మౌళిక వసతులు, 6 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగుల కొరకై సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... గ్రంథాలయాల ఏర్పాటుతో చిన్నారులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అన్ని వర్గాల వారికి పుస్తకాలను పొందుపరిచి సకల సౌకర్యాలు కల్పించడం విశేషమని కితాబిచ్చారు. గ్రామీణ విద్యార్థులకు సామర్థ్యాలను పెంపొందించే జ్ఞానానికి మార్గాన్ని సులభతరం చేయడం జరుగుతుందన్నారు. పుస్తక పఠనంతో విద్యార్థులలో విషయ పరిజ్ఞానం, పెంపొందుతుందని, పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. సామాజిక భవనాలపై సోలార్ విధానం ఏర్పాటు చేస్తుడడం భారం తగ్గించడం అని అన్నారు. అమెజాన్ సంస్థ సమాజిక గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్లో అమెజాన్ సంస్థ ద్వారా మరిన్ని సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డైరెక్టర్లు కార్లీ విషార్ట్, పీటర్, డాటా సెంటర్ హెడ్ శంకర్, కమ్యూనిటీ మేనేజర్లు తాతాజీ, చైతన్య, సెర్ఫ్ స్వచ్ఛంద సంస్థ సీఈవో పార్థ సారథి, సురేష్, సుధాకర్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గొరిగె కళమ్మరాజు, మాజీ ఎంపీటీసీ అచ్చన పద్మపాండు, ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, యువతి యువకులు పాల్గొన్నారు.

## సరస్వతిగూడలో ఘనంగా వినాయక నిమజ్జనం



కందుకూరు, మేజర్న్యూస్( సెప్టెంబర్ 19): మండంలోని సరస్వతిగూడలో వినాయన నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. శ్రీరామాంజనేయ యూత్ ఆధ్వర్యంలో గణేష్ లడ్డూ ప్రసాదాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంబాపల్లి విష్ణువర్ధన్రెడ్డి కైవసం చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలపై వినాయకుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూసరమోని రాము ముదిరాజ్, భూసరమోని యాదయ్య, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్, గ్రామపెద్దలు కాల్వ శ్రీనివాస్, ముఖేష్, గోపిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బి.మల్లేష్, శ్రీశైలం, రజినికాంత్, గ్రామస్తులు, యువకులు గణేష్ నిమజ్జనం పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపల్గా బాధ్యతలు స్వీకరించిన విష్ణుప్రియ



కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 19): తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ పాఠశాలల్లో ( మోడల్ స్కూల్స్)11 ఏండ్ల తర్వాత ఎట్టకేలకు బదిలీలు అయ్యాయి. మండలంలోని నేదునూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్గా విష్ణుప్రియ బాధ్యతలు స్వీకరించారు. పాలమాకుల మోడల్ స్కూల్ నుండి బదిలీపై వచ్చారు. ఇది వరకు ఇక్కడ పని చేసిన శ్రీధర్ వెల్దండ్ స్కూల్కు బదిలీపై వెళ్లారు. గురువారం తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపీడీవో సరితలను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలో సన్మానించారు.

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19) : నార్సింగి మున్సిపాలిటీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని మున్సిపల్ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. గురువారం 17 వ వార్డులో ఉన్నవార్డు ఆఫీసు వద్ద పొదుపు సంఘంలో ఉన్న మహిళలకు, సానిటేషన్లో ఉన్న స్వీపర్లకు నూతన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా తడి పొడి చెత్త, హానీకరమైన చెత్త అంతా ఒకే చోట కలిపి పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా గ్రూపుల నుంచి ముగ్గురు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ పోటీల్లో విజయం సాధించిన మహిళలను శాలువాతో సత్కరించి బహూమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మంజుల, మహమ్మద్, మాణిక్యం, సూపర్వైజర్లు ఆర్పీ సోని, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19) : టీపీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన మహేష్ కుమార్గౌడ్ను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు.

# యాలాల్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

● కేవీపీస్ జిల్లా నాయకులు ఉప్పలి మల్కయ్య



అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం.

యాలాల,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19)ః మండల కేంద్రంలో తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలి అంబేద్కర్ విగ్రహం ముందు కేవీపీస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా నాయకులు ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ... తహసీల్దార్ సమయపాలన పాటించకుండా,మండలం నుండి వివిధ గ్రామాల నుండి రైతులు మండల తహసీల్దార్ కార్యాలయంకు వచ్చి వారి సమస్యలు చెప్పడానికి వస్తే తహసీల్దార్ దురుసుగా మాట్లాడుతూ వెళ్లిపోండి అని తహసీల్దార్ అసహించుకుంటున్నారని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ నిరుపేద రైతులని పట్టించుకోవడం లేదని ఆరోపించారు.రైతులు విరసత్,మొటేషన్‌లు మీసేవలో కట్టుకొని వస్తే,వారి అర్జీలని పాటించకుండా కేవలం కొనుగోలు చేస్తున్న భూములని మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్నారు. మండలంలోని వివిధ గ్రామాలు అయినా బాగాయిపల్లి, కిష్టాపూర్,గంగసాగర్ , అన్నసాగర్ వివిధ గ్రామాలలో విరసత్ కోసం నోటరీ,సంబంధిత డాకుమెంట్స్ తెచ్చిన కూడా వివిధ కారణాలుతో మీరు కోర్ట్ నుండి లెటర్ తీసుకుని రావాలని సాకులు చెప్తున్నారని ఆరోపించారు. మండల తహసీల్దార్ అంటే మండలానికి మేజిస్ట్రేట్ ప్రభుత్వ అధికారులకు సుప్రీంగా ఉండాలి కానీ దీనికి విరుద్ధంగా యాలల తహసీల్దార్ విధులు నిర్వహిస్తున్నారన్నారు. యాలాల్ తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని లేనిచో రైతులందరిని ఐక్యం చేసి కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల యువ నాయకులు మెట్లి కృష్ణ, నర్సిములు,శ్రీనివాస్,రవి, నారప్ప,యధప్ప,జేసీబీ నరసిములు,రాజు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం



పరిగి రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19)ః పరిగి మండల పరిధిలోని ఘడిసిం గపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఇందులో భాగంగా మహిళా సాధికార బృందం సభ్యురాలు జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి మాట్లాడుతూ... పిల్లల చట్టాల గురించి వివరించారు. తమ చట్టాలను ఉపయోగించుకొని సమాజంలో ఆడపిల్లలు రక్షణ మరియు అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. బాల్య వివాహ నిరోధక చట్టం, మహిళ హెల్ప్ లైన్ 181 గురించి, చిల్డ్రన్ హెల్ప్ లైన్ 1098 గురి గురించి వివరించారు. సమాజంలో లింగ వివక్ష చూపకుండా అందరూ అమ్మాయిని అబ్బాయిని సమానంగా పెంచాలన్నారు. మహిళా సాధికారత బృందంలోని ఫైనాన్షియల్ లిటరసీ రాందాస్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరుగుతున్న వివిధ రకాల పరిస్థితుల గురించి దృష్టిలో పెట్టుకొని ఆడపిల్లలను ఆర్థికపరంగా చాలా భారం అవుతున్నదని గమనించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల పైన ఇంకా ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతున్నదన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన ఆడ పిల్లలకు చాలా ఉపయోగకరమైనది ఈ పథకంలో వారి యొక్క తల్లిదండ్రులు పొదుపు చేయడానికి నెలకు 250 రూపాయలనుంచి 1,50,000 వరకు మీకు దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లో గాని బ్యాంకులలో గాని పొదుపు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది కేంద్ర ప్రభుత్వము ఆ డబ్బు పైన 8.2 శాతంగా వడ్డీ రేటును కూడా ఇవ్వడం జరుగుతున్నది కావున పొదుపు చేసిన డబ్బు ఆడపిల్లలకు పై చదువులు చదువుకోవడానికి గాని పెళ్లిళ్లు మరియు ఇతరత్రా అవసరానికి ఉపయోగపడుతు ంది ఈ విధంగా మహిళలకు భరోసా కల్పించడం జరుగుతుంది మరియు మహిళలకు వృత్తి ,వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా ముద్ర లోన్ సదుపాయం, పిఎంఈజిపి ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుంది. ఎందుకనగా మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని చాలా విధాలుగా ప్రభుత్వాలు సహకారాన్ని అందిస్తున్నాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపద్యాయులు,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు సాధికారత బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా ఉనికిని చాటినప్పుడే సమాజంలో గుర్తింపు

● చిట్టి మల్ల గణేష్ దమ్మాయిగూడలో జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నిక



కీసర,మేజర్ న్యూస్: దమ్మాయిగూడ... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పద్మశాలి సంఘం పద్మశాలిలంద రూ ఆర్థికంగా ఎదిగి సామాజికంగా, రాజకీయంగా మన ఉనికిని చాటుకున్నప్పుడే సమాజంలో మనకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుందని మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గణేష్ నేత చిట్టి మిల్ల తెలిపారు. గురువారం మేడ్చల్ మ ల్కాజిగిరి జిల్లా పద్మశాలి సంఘ కార్యవర్గ సమావే శం జిల్లా అధ్యక్షులు గణేష్ నేత చిట్టిమిల్ల అధ్యక్షత న దమ్మాయిగూడ, తిరుమల గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులందరూ హాజరై సంఘ భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుటకు అభిప్రాయాలు సూచనలను తెలియజేశారు. అనంత రం జిల్లా అధ్యక్షులు గణేష్ నేత చిట్టిమిల్ల మాట్లాడు తూ ప్రపంచంలోనే మొట్టమొదటి కుల సంఘం మన పద్మశాలి సంఘం అని, మన సంఘ నిర్మాణా లను చూసి సమాజంలోని మిగతా కులస్తులు కూడా కుల సంఘాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దిశలో కొనసాగుతూ రాజకీయంగా లబ్ది పొందుతున్నారని తెలిపారు. పద్మశాలీల ఐక్యత, అభివృద్ధి కోసం ఆచా ర్య కొండా లక్ష్మణ్ బాపూజీ తన చివరి శ్వాస వరకు కృషి చేశారని, కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించవలసిన అవసరం మనందరిపై ఉంద ని, అందుకు మనందరం కార్యోన్ముఖులం కావాల ని అన్నారు. జిల్లాలోని పద్మశాలీల అందరిని ఏక తాటిపైకి తీసుకొచ్చి సామాజిక, ఆర్థిక,రాజకీయం గా ముందుకు తీసుకెళ్లడం సంఘం ఏకైక లక్ష్యం అ ని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రధాన కార్య దర్శి, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సంయుక్త కార్య దర్శిలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మరియు ము ఖ్య సలహాదారులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కోసం, పద్మశాలీల జీవనస్థితి గతుల మార్పు కోసం, జనాభా ప్రాతిపదికన రాజకీయ వాట సాదించే వరకు వెనకడుగు వేసేది లేదని తెలిపారు. పద్మశాలీ కుటుంబాల బాగుకోసం రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మరియు దేశవ్యాప్తంగా అఖిలభారత పద్మశాలి సంఘం చేస్తున్న కృషిని జిల్లా సంఘ కార్యవర్గ సభ్యులుముక్తకంఠంతో అభిన ందించారు. భవిష్యత్తులో వారి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యర్రమాద హరి నారాయణనేత, ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్ నేత, బోనకుర్తి అర్జున్ నేత, దోమల రాజేం ద్ర కుమార్ నేత, వడ్డేపల్లి వంశీ కుమార్ నేతలు, కార్యదర్శులు సబ్బం రామకృష్ణ నేత, కటకం శ్రీని వాస్ నేతలు, సంయుక్త కార్యదర్శులు దొంత వెంక టేశ్వర ఋషి నేత, గుర్రం రామకృష్ణ నేత, పాసికం టి హరిబాబు నేత, బోనకుర్తి శ్రీనివాస్ నేత, ఎర్ర మాద సాయి చరణ్ నేతలు, ప్రచార కార్యదర్శి సా మల నరసింహ నేత, సంఘ ముఖ్య సలహాదారు లు కూరపాటి నాగేశ్వరరావు నేత, బొమ్మ అమరేం దర్ నేతలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి బొమ్మ ప్రవళిక నేత, పడిగే రవి నేత, విజయ్ కుమార్ నేత, అనిల్ కుమార్ నేత తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పోచారం హనుమాన్ యూత్ వినాయక శోభ యాత్ర

● రెండు లక్షలకు లడ్డును కైవసం చేసుకున్న బద్దం శ్రీనివాస్ రెడ్డి



లడ్డును కైవసం చేసుకున్న బద్దం శ్రీనివాస్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19) : పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామంలోని హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని లడ్డు వెలం పాట సాయంత్రం నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన బద్దం శ్రీనివాస్ రెడ్డి అత్యధికంగా వేలం పాడి రెండు లక్షలకు వినాయకుని లడ్డును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి లడ్డును అందజే శారు. అనంతరం డిజే చప్పులతో రంగు రంగు విద్యుత్ దీపాల మధ్య వినాయక నిమజ్జనం యాత్ర సాగించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం



వేలంలో లడ్డూను దక్కించుకున్న మాజీ ఉప సర్పంచ్ ఈడిగి రవీందర్‌గౌడ్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 19): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎన్కెపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టిం చిన వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు. గ్రామంలో యువకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు వినాయకుడి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఈడిగి రవీందర్‌గౌడ్ రూ.51వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడిగి మురళీగౌడ్, వడ్ల రవీంద్రచారి, తలారి వెంకట్ ముదిరాజ్, వడ్ల సురేందర్‌చారి, శెట్టి చంద్రశేఖర్, రాయికోటి వెంకట్‌రెడ్డి, ఈడిగి వెంకటేశ్‌గౌడ్, ఈడిగి రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

## కొడంగల్ మండల అధ్యక్షుడిగా అబ్దుల్‌హక్



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 19): కొడంగల్ మండల పీఆర్‌టీయూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో పీఆర్‌టీయూ కొడంగల్ మండల అధ్యక్షుడిగా అబ్దుల్‌హక్, ప్రధాన కార్యదర్శిగా దినేశ్‌సింగ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.వెంకటేశం, మహిళా ఉపాధ్యక్షురాలిగా రజితరెడ్డి, కార్యదర్శిగా బస్వంత్, మహిళా కార్యదర్శిగా మహేశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందుంటూ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.

పీఆర్‌సీ, డీఏ, పెండింగ్ బిల్లులు, హెల్త్‌కార్డులు, సీపీఎస్ రద్దు డిమాండ్‌ల సాధన కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాంరెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు యాదగిరి, ఎండీ.సులేమాన్, మహేందర్‌సింగ్, గోపినాథ్, వెంకటయ్య, ఏసురత్నం, చెన్నకేశయ్య, జిల్లా అసోసియేట్ శరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు కందనెళ్ళి గుట్టను కాపాడండి

● రాజకీయ నాయకుల అండదండలతో రాజ్యమేలుతున్న అక్రమార్కులు ● గుట్ట మట్టిని కొల్లగొట్టి....వెంచర్ లకు మట్టిని తరలించి సొమ్ము చేసుకొంటున్న వైనం ● విబేదాలు పక్కనపెట్టి అందరూ ఒక్కటై మట్టిని అమ్ముకుంటున్న వైనం ● కళ్ళు మూసుకున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు ● రైతులు ఒక ట్రాక్టర్ మట్టి కొట్టుకుంటే గద్దల గుంపుగా వాలే అధికారులకు ఏమైంది..?


అక్రమంగా ప్రభుత్వ భూమిలో నుంచి ఎర్ర మట్టి తరలిస్తున్న దృశ్యం.



పెద్దేముల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19)ః పెద్దేముల్ మండల పరిధిలోని కందనెళ్ళి గ్రామంలో సర్వే నెంబర్ 240 లో ఒక ఎకరా ప్రభుత్వ భూమిని, గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సబ్ స్టేషన్ కు కేటాయించారు. కానీ ఆ భూమి గుట్ట ప్రాంతం ఉండడంతో, గుట్టను చదను చేస్తూన్నామని చెప్పి, ఒక ప్రైయివేట్ వెంచర్ కు వందల ట్రిప్పులను తరలిస్తున్నారు. ఒక రైతు తన పొలానికో లేక ఇంటికో, ఒక ట్రాక్టర్ మట్టిని తరలిస్తే గద్దల గుంపులా వాలి ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసులు పెట్టె రెవెన్యూ మైనింగ్ అధికారులకు ఇంత పెద్ద మొత్తం లో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఒకరోజుకు 300 ట్రిప్పులకు పైగా పెద్ద వాహనాలలో మట్టిని తరలిస్తుంటే అధికారులు ఎం చేస్తున్నారు అని సామాన్య జనాలు ప్రశ్నిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కందనెళ్ళి గుట్టను కొళ్లగొడుతున్నారు అని ప్రచారం చేసిన నాయకులే... నేడు అన్నీ తామై గుట్టను కోళ్లగొట్టడంలో ప్రధాన పాత్ర పోసిస్తున్నారు అని కంద నెళ్ళి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు...తాము లాభం పొందడానికి కంద నెళ్ళి గ్రామంలో గ్రూపు తాగాదాలు పెట్టి మరీ లాభం పొందు తున్నారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదేం న్యాయం తమకు ఒక న్యాయం మందికో న్యాయమా...అని సామాన్య జనాలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా కలెక్టర్ గారు స్పందించి అక్రమ మట్టి తరలింపును అడ్డుకొని అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నాను.

## జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ

● వికారాబాద్ జిల్లా విద్యా శాఖాధికారిణి రేణుకా దేవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లోని స్పెషల్ ఆఫీసర్, పిజిసిఆర్టి, సిఆర్టిటి, పిఈటిలు అదేవిధంగా అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలోని స్పెషల్ ఆఫీసర్ సిఆర్టీల ఖాళీలలో తాత్కాలిక కాంట్రా క్టు పద్ధతిలో పనిచేయుటకు గత సంవత్సరం ఆన్లైన్ ద్వారా పరీక్ష నిర్వహిం చడం జరిగిం దని, తద్వారా మెరిట్ లిస్ట్ ఆధారంగా ఖాళీలను భర్తీ చేయడం జరిగిందని జిల్లా విద్యా శాఖాధికారిణి రేణుకాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 2024 - 25 విద్యా సంవత్సరంలో ఉన్నటువంటి ఖాళీలను గత సంవత్సరం నిర్వహించిన పరీక్ష మెరిట్ లిస్టులో ఉన్న అభ్యర్థులతో ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేయమని ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో స్పెషల్ ఆఫీసర్ 03, పీజీ సీఆర్టీ ఇంగ్లీష్ - 05, పీజీ సీఆర్టీ ఫిజిక్స్ - 01, పీజీ సీఆర్టీ కెమిస్ట్రీ - 02, పీజీ సీఆర్టీ బాటనీ - 01, పీజీ సీఆర్టీ నర్సింగ్ ఎ - ఎఎ - 04, పీజీ సీఆర్టీ తెలుగు - 03, సీఆర్టీ తెలుగు 01, సీఆర్టీ హిందీ - 03, సీఆర్టీ ఇంగ్లీషు - 02 , సీఆర్టీ మాథ్స్ - 06 , సీఆర్టీ ఫిజికల్ సైన్స్ - 04, సీఆర్టీ బయోలాజికల్ సైన్స్ - 04, సీఆర్టీ సోషల్ 01, మరియు పిఈటీ - 05, అలాగే అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో - స్పెషల్ ఆఫీసర్ 01 , సీఆర్టీ మాథ్స్ 01 మొదలగు ఖాళీలు ఉన్నాయని ఆమె తెలిపారు.

## కలెక్టరేట్‌లో ఈ నెల 21న జాబ్ మేళా

● జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 19):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం అధ్వర్యంలో, ఈ నెల 21న, కలెక్టరేట్ లోని ఎస్ - 9 ఆఫీసు లో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు.. ఉదయం 11 గంటల నుంచి 2 గంటల వరకు జాబ్ మేలా నిర్వహిస్తునట్లు ఆ శాఖ అధికారిణి ఎం.రాధిక తెలిపారు. గురువారం ఆమె ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేస్తూ, ఈ జాబ్ మేళాలో బెల్ స్టార్ కంపెనీ ప్రతినిధులు సేల్స్ ఆఫీసర్, బ్రాంచ్ మేనేజర్, బ్రాంచ్ అకౌంటెంట్ పోస్టులకు ఇంటర్వ్యూలు తీసుకుంటారన్నారు. ఈ పోస్టులకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా,ఏదైన డిగ్రీ కలిగి ఉండాలన్నారు. వేతనం రూ.15,000ల మేరకు చెల్లిస్తారని,ఆసక్తి గల యువతీ, యువకులు www.nic.gov.in పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని, జాబ్ మేళాకు హాజర్ కావాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం. రాధిక సూచించారు. అదనపు సమాచారం కోసం సెల్ మెంబర్లు : 9866465024, 7386809422 లకు సంప్రదించవచ్చున్నారు.

## ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి


జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి.

వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19)ః ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా కోర్టు హాలులో ఆయన వికారాబాద్ జిల్లా పోలీసు అధికారులతో సమన్వయ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ నెల 28 న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిదంగా చూడాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజి పడదగిన కేసులను రాజీ కుదుర్చుని తమ కేసులను తొలగించుకునేందుకు ఈ లోక్ అదాలత్ చక్కటి అవకాశామని తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ,న్యాయమూర్తి డి. బి. షీతల్.,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీకాంత్,అద నపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి శృతి దూత, వికారాబాద్ జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,వికారాబాద్,పరిగి,తాండూరు డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి,కరుణా సాగర్ రెడ్డి,కె.బాలకృష్ణ రెడ్డి,సైబార్ సెక్యూరిటీ డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి,వికారాబాద్ టౌన్,ధారూర్,కరణ్‌కోట్,కొడంగల్ సీఐలు నాగరాజు,భీమ్ కుమార్, అశోక్,ఎన్.శ్రీధర్ రెడ్డి,డిసిఆర్‌బి సీఐ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## 21న మేడ్చల్ జిల్లా టి.జీ.వో అసోసియేషన్ ఎన్నికలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్, 19):మేడ్చల్ - మల్కాజి గిరి జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నికలు ఈ నెల 21న, ఉదయం 10:30 గంటలకు జిల్లాలోని శామీర్ పేట లోని మెగుళ్ళ వెంకటరామిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్టూ ఆ సంఘం జిల్లా బాధ్యులు ఏ. కె .మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సెంట్రల్ తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్యామ్‌లు హాజరవుతా రన్నారు. అలాగే ఈ సమావేశంలో అసోసియేషన్ కోశాధికారి ఉపేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీనివాస మూర్తి, ఇతర కేంద్ర సంఘం సభ్యులు పాల్గొననున్నా రాన్నారు. జిల్లాలో గెజిటెడ్ అధికారులు అందరు ఈ ఎన్నికలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు

● మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 19):మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో నిర్మాణ మైన ఫ్యాక్స్ కాన్ కంపెనీలో సబితా ఇంద్రారెడ్డి ప్రోత్భలంతో మహేశ్వరం నియోజకవర్గం నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైయస్సార్ పార్క్ ఆవరణలో అల్మాస్గూడలో జరుపబడును అని తెలిపారు. నిరుద్యోగ మహిళలకి మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని అర్హతలు 18 నుంచి 30 సంవత్సరాల లోపు మహిళలందరికీ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని విద్యార్హతలు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ ఉన్న మహిళలందరూ అర్జీ పెట్టుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పనిచేయవలసిన స్థలం తుక్కుగూడ కొంగరకలాన్ గ్రామం అని మొట్టమొదటి శాలరీ 13 వేల నుండి ఉంటుందని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కూడా ఉంటుందని అన్నారు. టిఫిన్ లంచ్ ఉచితంగా అందజేస్తామని పికప్ చేసుకోవడం మళ్ళీ వదిలివేయడం అంతా ఉచితమే అని అన్నారు. మిగతా వివరాల కొరకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు. సంప్రదిం చవలసిన నెంబర్లు 8639597946/7670832668.

## పేదలకు అండగా కాంగ్రెస్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


ఎల్‌వోసి అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అహర్నిషలు పనిచేస్తుందని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఫరూక్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామానికి చెందిన మట్ట యాదగిరి గౌడకురు.1లక్షా25 వేల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయ నిధి అనేది కల్పవృక్షం లాంటిదని అన్నారు. ఎవరు అనారోగ్యంతో ఉన్నా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలిజర్ల మాజీ ఎంపిటిసి వాడ్యాల నర్సింహ్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాజు, నాయకులు జాంగారి జంగయ్య, అనిమి గణేష్, జాంగారి రవి, మట్ట వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌ఐ డి-82 ఉపకాలువ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే


డి- 82 ఉపకాలువ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19): మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా మాడ్గుల మండలం నాగిల్ల వరకు సాగునీటిని అందించే డి-82 ఉపకాలువ నిర్మాణ అసంపూర్తి పనులు వడివడిగా సాగుతున్నాయి. ఈ మేరకు గురువారం ఇరిగేషన్‌శాఖ ఎస్.ఇ ఏఎస్ఎన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీకాంత్, డి.ఇ దేవానంద్, ఇతర అధికారులు, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నేతలతో కలిసి ఉపకాలువ నిర్మాణ పనులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అసంపూర్తి పనులు త్వరితగతిన, నాణ్యతగా పూర్తిచేయాలని నిర్మాణ కాంట్రాక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపకాలువ నిర్మాణ పనులను పరిశీలించిన వారిలో ఇరిగేషన్ శాఖ ఏ.ఇ రాఘువేంద్రరెడ్డి, పి.ఎం వెంకటరావు, నాగిల్ల సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్కాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ బిసిసెల్ అధ్యక్షులు గునిగంటి నిరంజన్‌గౌడ్, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయులు బాధ్యతగా

# నాణ్యమైన విద్యను బోధించాలి

**● డీఈఓ ఐ. విజయ కుమారి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 19)ః ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు ఉపాధ్యాయులు బాధ్యతగా అత్యుత్తమ క్రమశిణతో కూడుకున్న నాణ్యమైన విద్యను బోధించాలని జిల్లా విద్యాధికారి(డీ ఈఓ) విజయకుమారి సూచించారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శామీర్ పేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల్లో హెచ్ఎం వేణు ఆధ్వర్యంలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీ ఈఓ విజయకుమారి విచ్చేసి పర్యవేక్షణ జరిపారు. ఈ సందర్భంగా డీఈఓ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థుల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను అత్యుత్తమ క్రమశిణతో తీర్చిదిద్ది పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులను సాధించేలా బాధ్యతగా తయారుచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల్లో అభ్యాస సమార్యలను అంచలం చలుగా పెంచుతు అత్యుత్తమ మెరికల్లా తీర్చిదిద్దాలని డీ ఈఓ చెప్పారు. నేషన్



అచీవ్మెం ట్ సర్వే (ఎన్ఎస్)కు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయాలని డీఈఓ ఉ పాధ్యాయులకు బోధించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట జడ్పీ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 12 పాఠశాలలకు చెందిన 24 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిలాద్- ఉన్ -నబి ర్యాలీలో పాల్గొన్న నాయకులు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19)ః మిలాద్- ఉన్- నబి సందర్భంగా మండలంలోని గోకఫసల్వాద్ గ్రామంలో ముస్లింలు నిర్వహించిన ర్యాలీలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్ పాల్గోని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హిందూ ముస్లింలు అందరూ కలిసికట్టుగా ఉండి భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమ్ రెడ్డి, దానప్ప, మొగులప్ప, శ్రీకాంత్ రెడ్డి, కొండ గోపాల్, జాకీర్ అలీ, షకీల్ మహమ్మద్ మన్సూర్, మాసిమ్ ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



ఆమనగల్లు, మేజర్న్యూస్(సెప్టెంబర్ 19): రైతు రుణమాఫీ, 6 గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ రాష్ట్రకమిటి ఇచ్చిన ప్రజాభవన్ ముట్టడి నేపధ్యంలో గురువారం ఆమనగల్లు మండలంలో పలువురు బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఉన్నతాధికారుల ఆవేశాల మేరకు ముందస్తు అరెస్ట్ చేసిన బిఆర్ఎస్ నాయకులను స్టేషన్కు తరలించి సాయంత్రం సొంతపూచికత్తుపై విడుదల చేసినట్లు ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు. ముందస్తు అరెస్ట్ చేసినవారిలో మాజీ ఎంపిటిసి దోనాదుల కుమార్, బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, పంతునాయక్, శ్రీనునాయక్, రమేష్నాయక్ తదితరులు ఉన్నారు.

## స్నేహితురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 19): ప్రమాదంలో భర్త మృతి చెందిన చిన్ననాటి స్నేహితురాలుకు అండగా నిలిచిన బాల్యమిత్రులు. విషయం తెలుసుకున్న కందుకూరు ఉన్నత పాశాలలో తమతో పాటు చదువుకున్న బాల్యమిత్రురాలు గీతకు రాజేష్తో వివాహ ం కాగా ప్రమాదంలో భర్త మరణించడంతో దుఃఖఃతో ఉన్న గీతను తన పదవ తరగతి (2007-08) బ్యాచ్ విద్యార్థుల కుటుబాన్ని పరామర్శించి రూ.43,500 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా స్నేహితులు మాట్లాడుతూ..జీవితంలో విషాదకరమైన సంఘటన జరగడం దురదృష్టమన్నారు. స్నేహితురాలు కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పదవ తరగతి మిత్రులు పాల్గొన్నారు.

## మహేశ్వరి కుటుంబానికి అండగా నిలిచిన వడ్ల నందు



వైద్యులతో మాట్లాడుతున్న నాయకులు వడ్ల నందు

బంట్వారం, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19)ః మహేశ్వరి కుటుంబానికి బీజేపి నాయకులు వడ్ల నందు అండగా నిలిచారు. మండల పరిధిలోని సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన జి.మహేశ్వరి గత కొంత కాలంగా రెండు కిడ్నీల సమస్యతో బాధపడుతుంది. సహాయం కోసం వేచి చూడగా, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు స్పందించారు. బీరంగూడ లోని శ్రీ వేద హాస్పిటల్ యాజమాన్యాన్ని సంప్రదించి దాదాపు 10 లక్షల వరకు అయ్యే వైద్య ఖర్చులు 6 లక్షల 50 వేల వరకు తగ్గించినట్లు తెలిపారు. అదేవిధంగా తను వంతు సహాయంగా 1 లక్షల ఆర్థిక సహాయం అందజేసి టెస్టులు కూడా చేయిస్తానని తెలిపారు.

# గ్రామాలలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు





కేశంపేట్ మేజర్ న్యూస్ (అక్టోబర్ 19) : కేశంపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ లలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) మరియు మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో ) ప్రత్యేక అధికారి ,ఆదేశాల ప్రకారం గ్రామపంచాయతీలో సెప్టెంబర్ 17 నుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం మండల పరిధిలోని తొమ్మిది రేకుల, వేముల్ నర్వ ,పాటిగడ్డ, కాకునూర్, దత్తాయపల్లి ,కోనయపల్లి ,మంగళ్ గూడెం, దేవుని గుడి తండా, విడుదవెల్లి ,సంతాపూర్, పోల్కన్ గుట్ట తండా, తదితర గ్రామపంచాయతీలో.. రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, అంగన్ వాడి టీచర్లు, ఏఎన్ఎం ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది , ప్రత్యేక అధికారులు,సంబంధిత అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు.

స్వచ్ఛతా హి సేవ (%ూనూ%) ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు జరుపుకుంటారు. ఇది భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని తాగునీరు మరియు పారిశుద్ధ్య శాఖ ద్వారా అమలు చేయబడుతుంది. ఇది 15 సెప్టెంబర్ 2018న దేశవ్యాప్తంగా ప్రారంభించబడింది. స్వచ్ఛత హి సేవను భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తాగునీరు పారిశుద్ధ్యం విభాగం ప్రారంభించింది. దీని లక్ష్యం.. గ్రామీణ ప్రాంతాలలో వారసత్వ వ్యర్థాలను శుభ్రం చేయడానికి ఘన వ్యర్థాల నిర్వహణ కోసం వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రజలను సమీకరించడం. మరియు నినాదం " ఏక్ కదమ్ స్వచ్ఛతకి ఔర్"ఆరోగ్యకరమైన వాతావరణం శారీరక శ్రేయస్సు కోసం స్వచ్ఛత ముఖ్యమైనది. ప్రతి ఒక్కరూ మంచి పరిశుభ్రత పారిశుద్ధ్యం







తెలుసుకోవడం కోసం. భారత ప్రభుత్వ చలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. అని అధికారులు తెలిపారు. మరియు అక్టోబర్ రెండో తేదీ న గ్రామసభల ఏర్పాట్లు ,మాత్మ గాంధీ జయంతి ఉత్సవాలు ,స్వచ్ఛభారత్ దినోత్సవం, సందర్భంగా బహుమతులు పారిశుద్ధ్య సిబ్బందికి , సన్మానం ,భీమా పత్రాలు, (పి పి ఈ) కిట్లు అందజేయాలని ప్రభుత్వ నిర్వహచి అధికారులకు ఆదేశించారు.

## కొంపల్లి చెరువులో పడి వ్యక్తి మృతి

వికారాబాద్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 19)ః
నిమర్జనం చేసిన వినాయకులకు ఉన ఇనుప సీకులను తీసుకునేందుకు వెళ్లిన వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలో చోఎటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మోమన్పేట్ మండలం దుర్గం చెరువు గ్రామానికి చెందిన పెద్దకగొల్ల అనంతయ్య (42) గత కొన్ని రోజులగా వికారాబాద్ పట్టణంలోని కొత్తగడిలో స్థిరపి భార్య పిల్లలతో కలిసి కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మంగళవారం రాత్రి పలు వినాయకులు కొంపల్లి చెరువులో నిమర్జనం కాగా బుధవారం అనంతయ్య చెరువులోకి దిగి సీకులను తీసే ప్రయత్నం చేసినట్లుగా తెలుస్తుంది. అయితే ఈ క్రమంలోనే అనంతయ్య నీట మునిగే మృతి చెందాడు. గురువారం అటుగా వెళ్తున్న కొంపల్లి వాసులు గమనించి పోలీస్కుల సమాచారం అందించడంతో పోలీస్లకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీసి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## టాటా సోల్ఫుల్ సంస్థ మసాలా మ్యూస్లీ ప్రారంభం

హైదరాబాద్, మేజర్న్యూస్: భారతదేశంలో ప్యాకేజెడ్ ఫుడ్ మార్కెట్లో లీడర్ అయిన టాటా సోల్ఫుల్ సంస్థ టాటాసోల్ఫుల్ మసాలా మ్యూస్లీని ప్రత్యేకంగా ప్రారంభించింది. ఈ వినూత్నమైన ప్రోడక్ట్ సాధారణ మ్యూస్లీ కంటే ప్రత్యేకమైన, రుచికరమైన అల్పాహారం అందించడంతో పాటు... సరసమైన ధరలో ఆరోగ్యకరమైన, స్పష్టంగా చెప్పాలంటే భారతీయ అల్పాహారం, స్నాక్స్ రంగంలో ఒక సరికొత్త దశను సూచిస్తుంది. 'మస్త్ మసాలా' 'టీఖా ట్విస్ట్' అనే రెండు రకాల ఫ్లేవర్లలో లభిస్తుంది. టాటా సోల్ ఫుల్ మసాలా ముయెస్లీ తృణ. దాన్యాల (మిల్లెట్స్) ఆహార అనుభవాన్ని అత్యంత ప్రత్యేకంగా అందించడమే లక్ష్యంగా ఈ ప్రొడక్ట్ను అందిస్తుంది. టాటా సోల్ ఫుల్ మసాలా మ్యూస్లీ... మ్యూస్లీని రుచికరమైన మసాలా ట్విస్ట్తో మిళితం చేసే ఒక అగ్రగ్రామి ప్రొడక్ట్. 16% క్రంచీ మిల్లెట్ల రుచితో రూపొందించబడింది.

# కెఎల్ఐ ఉపకాలువతో ఆమనగల్లు మండలానికి సాగునీరు

**▶▶ కెఎల్ఐ డి-82 ఉపకాలువ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ▶▶ వారం రోజుల్లో కాలువ అసంపూర్తి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం ▶▶ త్రిబుల్ ఆర్ తమ భూములు కోల్పోకుండా చూడాలని సింగంపల్లి దళిత రైతుల వినతి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 19):మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా ఆమనగల్లు మండలానికి సాగునీరు అందించేందుకు చేపట్టిన డి-82 ఉపకాలువ నిర్మాణ పనులను గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంబంధితశాఖల అధికారులు, స్థానిక నాయకులు, రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కాలువల నిర్మాణంలో అసంపూర్తికి గల కారణాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో భాగంగా మండలంలోని మేడిగడ్డ శంకర్ కొండ తండాల మధ్య కాలువ నిర్మాణంలో బండ రావడం, పక్కనుండి మిషన్ భగీరథ పైప్ లైన్ ఉండడంతో బ్లాస్టింగ్ చేసేందుకు ఇబ్బంది ఏర్పడడంతో పనులలో జాప్యం జరుగుతుందని అధికారులకు ఎమ్మెల్యేకు వివరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప కాలువ అసంపూర్తి పనులను వారం రోజుల్లో పూర్తి చేసి 15 రోజుల్లో చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేలా చూడాలని చెప్పారు. కాలువ పక్క నుండి తాత్కాలికంగా త్రాగునీటి పైపులైను ఏర్పాటు చేయాలని అందుకోసం 10 లక్షల రూపాయలను తాను అందజేస్తానని, అదే సమయంలో గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకొని కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూనిర్వాసిత రైతులకు ఇప్పటికే 40 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేసిందని, సాంకేతిక కారణాలతో ఆగిపోయిన 15 కోట్ల రూపాయలను దసరాలోగా విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారు.

త్రిబుల్ ఆర్ తో భూములు కోల్పోకుండ చూడాలని ఎమ్మెల్యేకు వినతి

రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామంలో తమ భూముల మీదుగా రోడ్డు నిర్మాణం కోసం మార్కింగ్ చేశారని, తమ భూముల మీదుగా రోడ్డు వెళ్లకుండా భూములకు రక్షణ కల్పించాలని గ్రామానికి చెందిన పలువురు దళిత రైతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. తమకున్న అర, ఎకరం భూములలో నుండి రోడ్డు పోతే తాము బ్రతికేది ఎలా అని వారు వాపోయారు. తమ భూముల ద్వారా రోడ్డు నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఏఎస్ఎన్ రెడ్డి, ఈఈ శ్రీకాంత్, డిఈ దేవానంద్, కాంగ్రెస్ నాయకులు జగన్, నర్సింహ్మా, కృష్ణ నాయక్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.



## కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : సీఐటీయూ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్మికురాలు పూడూరు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆర్థిక సాయం కింద సీఐటీయూ యూనియన్ నాయకులు రూ.4 వేల సాయం చేశారు. అందులో భాగంగా గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధ్యక్షులు యాదగిరి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వారికి రూ.10 లక్షల ఇన్సూరెన్స్, రూ.26 వేల వేతనం వెంటనే అమలు చేయాలన్నారు. కార్మికులు అనేక మంది తమ ప్రాణాలను, ఆరోగ్యాన్ని త్యజించి పని చేస్తుంటారన్నారు. అలాంటి వారికి అండగా నిలువాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు యాదగిరి, సురేష్, జగన్, సుభాష్, నవీన్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యంతరాలకు ఈ నెల 21 వరకు గడువు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు19): అన్ని గ్రామాల ఓటరు జాబితల్లో సవరణలు, అభ్యంతరాల విషయమై ఈ సమావేశం నిర్వహించామని ఎంపీడీవో శైలజారెడ్డి, తహశీల్దార్ సైదులు తెలిపారు.గురువారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈ నెల 21 సాయంత్ర గంటలలోపు లిఖిత పూర్వంకగా రాసి అందజేయాలని తెలిపారు. సమయం అయిపోయిన తరువాత దరఖాస్తూ స్వీకరించబడదు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను ఎండగడుతాం

**– బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావులకోల్ల నాగరాజు**





గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : అబద్ధాల హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా భవన్ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు వారిని హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని బూటకపు హామీలు ఇచ్చి అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయకుండా అందరికీ చేసినట్లు తెలిపారు. రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేసే వరకు కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మణికొండలో తడి పోడి చెత్తపై అవగాహన....



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 19): మణికొండలో మున్సిపల్‌లోని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆద్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని 2వ వార్డు, 10వ వార్డు మరియు 17వ వార్డులలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా తడి మరియు పోడి చెత్త పై అవగాహన కార్యక్రమం, అల్కాపూర్ 17వ వార్డు సెక్రటేరియట్ కాలనీ నాలా వద్ద చెత్తను క్లీన్ చేయడం జరిగింది. పిచ్చమొక్కలను తొలగించి మంచి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఎఈఈ. సంజయ్, టిఎంసి లక్ష్మీ, ఈఈ. సంపత్, సంబంధిత అధికారులు, బిల్ కలెక్టర్స్ మరియు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 19) : హైదర్‌షాకోట్ అంబేద్కర్ యూత్ అసోసియేషన్ లడ్డు వేలం పాటలో ఎల్ల ప్రసాద్ రూ.1.03 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రాజేష్, శ్రీరామ్, సుజిత్, భానుచందర్, ఎల్.ప్రసాద్, నర్సింహ్మా, కమలాకర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



హిమగిరినగర్ కాలనీలోని జై శ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో రూ.1.85 లక్షలకు గణనాధుని లడ్డును వేలంపాటలో కింగ్స్ బార్ అండ్ రెస్టారెంట్ యజమాని మద్దెల రాజు గౌడ్ దక్కించుకున్నారు.



సాయిబాలాజీనగర్ స్ట్రీట్ నెంబర్ 3 లో నెలకొల్పిన వినాయక మండపంలో గణనాధుని లడ్డు ప్రసాదాన్ని 1.30 లక్షలకు హర్షవర్ధన్‌రెడ్డి కైవసం చేసుకున్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేసన్ రెండవ వార్డు గంధంగూడ విలేజ్ వినాయక్‌నగర్ కాలనీలో వినాయక లడ్డును వెంకటేష్ నాయక్ అండ్ ఫ్యామిలీ వారు రూ.2,22,222 లకు దక్కించుకున్నారు. అంతేకాకుండా కలశాన్ని రూ.77,516 లకు శ్రీ వికాస్ సాంగి అండ్ ఫ్యామిలీ వారు సొంతం చేసుకున్నారు. ధనమాలను కాలనీ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి రూ.6,666 లకు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్యగౌడ్, బాలు నాయక్, లింగయ్య, కృష్ణయ్య, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పుప్పాలగూడ జై భవానీ యూత్ అసోసియేషన్ లడ్డు వేలంపాటలో పుప్పాలగూడ కు చెందిన బీ.మహేష్ లడ్డును రూ.2.45 లక్షలకు దక్కించుకున్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఇంద్రానగర్ వీకర్ సెక్షన్ కాలనీలో నెలకొల్పిన వినాయక మండపంలో రూ.31 వేలకు లడ్డును శివకుమార్ దక్కించుకున్నారు.

